కథ

# దెబ్బ

కందుకూరి వెంకట నరేందర్
94404 02871



జిల్లా కలెక్టర్‌ను అయ్యాక.. దాదాపు పదిహేనేళ్ల తరువాత.. మొదటిసారి మా ఊరికి వెళ్తున్నాను. ఎప్పుడో నానమ్మ చనిపోయాక.. ఊరికి దూరమయ్యాను. పదిహేనేళ్ల కింది పల్లెలా లేదు. సిమెంటు రోడ్డు మీద.. ఇరువైపులా చెట్లతో, వరి పొలాల పచ్చదనంతో నిండింది.

'గొల్లపల్లికి స్వాగతం' అనే గ్రామపంచాయతీ బోర్డు కనిపించగానే.. నా శరీరం పులకించిపోయింది.

దూరంగా చెరువుకట్ట కింద ఒక పెద్ద వేపచెట్టు.. పక్కనే పోచమ్మగుడి. వాటిని చూడగానే కళ్లు చెమర్చాయ్.

నేను మూడో తరగతి చదువుకుంటున్నప్పుడు, అర్ధరాత్రి వచ్చే కరెంటుతో పొలానికి నీళ్లు పెట్టబోయి.. ఆ చెట్టు దగ్గరే కరెంట్ షాక్‌తో చనిపోయాడు నాన్న.

''సార్.. మీరేదో ఎగ్జయిట్ అవుతున్నారు'' అన్నాడు.. కార్లో పక్కకు కూర్చున్న పీఏ.

''ఏం లేదు రాజు!'' అన్నాను.

అతని చేతుల్లో పెద్ద గిఫ్ట్ ప్యాక్ కొంత ఇబ్బంది పెడుతున్నట్టు ఉంది.

''సార్! అడుగుతున్నానని అనుకోకండి. ఈ గిఫ్ట్ ప్యాక్ ఎవరికోసం. అసలు దీంట్లో ఏముంది?'' అన్నాడు.

అలా అడగడం అరగంటలో అది నాలుగోసారి.

చిన్నగా నవ్వి ఊరుకున్నాను.

ఇంకా రెండు కార్లు మా ముందర.. నాలుగు కార్లు వెనుకా అనుసరిస్తున్నాయి.

ఆ పచ్చని పొలాలను చూస్తుంటే వాటి మధ్యలో ఎండిపోయిన చింతచెట్టును చూసి.. బాల్యంలోకి వెళ్లిపోయాను.

* * *

శీనుగాడు, వేణుగాడు, రాజేష్‌గాడు, స్వాతి, రెండు జెళ్ల రాధిక, నేను, రమేష్‌గాడు.. పొద్దున్నే ఆ చింతచెట్టు